చిత్రాలు : చంద్ర శేఖర్ జోషి ; అనువాదం: కె. ఎస్. వసంతలక్ష్మి

ISBN 81-237-1902-2

ప్రథమ ముద్రణ 1998 *(శక 1920)*

CHATUR LADKI *(Telugu)*
రూ. 6.00
డైరెక్టర్, నేషనల్ బుక్ ట్రస్ట్, ఇండియా, ఎ-5, గ్రీన్‌పార్క్,
న్యూఢిల్లీ - 110016 ద్వారా ప్రచురింపబడినది.


ఒక ఊరిలో ఒక పేద రైతు ఉండే వాడు. అతనికి నలుగురు పిల్లలుండే వారు.
ఒక మారు మహమ్మారి జబ్బు ఆ ఊరంతా వ్యాపించింది. దాంతో అతని భార్య, ముగ్గురు పిల్లలూ మరణించారు. ఒక్క ఆడపిల్ల మాత్రం బ్రతికి బైటపడింది.
ఆ అమ్మాయి పెరిగి పెద్దదైంది. తండ్రికి ఎంతో చేదోడు వాదోడుగా ఉండేది.



ఒక రోజు ఆ అమ్మాయి ఇలా అంది
నాన్నగారూ, ఇంటిని బాగుచేయించాలి. లేకపోతే మనం తల దాచుకోలేము.
నా కూతురు పెద్దదౌతోంది. సరైన చీరెలు కొనాలింక. కాని డబ్బేది?
రైతు షావుకారు దగ్గరకెళ్లాడు.
“దండాలు షావుకారుగారూ. నాక్కొంచెం అప్పు కావాలి. తిండిగింజలు తెచ్చుకోడానికి కూడా డబ్బుల్లేవు. పొలంలో నాటేందుకు విత్తనాలు, కాస్త ఎరువు కూడా కొనాలి. నాకూతురుకు చీరెలు తేవాలి. కాస్త డబ్బు అప్పు యివ్వండి బాబూ.”


"ఇదివరకు తీసుకున్న అప్పింకా తీర్చనేలేదు, నువ్వు. అయినా గానీ ఇస్తాను మీ అమ్మాయిని మా ఇంట్లో పనికి పంపించు."
అయ్యోబాబు, పిల్లని మీ ఇంటికి పంపించేస్తే నాకెవరు సాయం చేస్తారు బాబు? ఈ మారు పంటలు బాగా పండ నివ్వండయ్యా, అప్పు అంతా తీర్చేస్తాను అప్పుడు పిల్లని పన్లోకి కూడా_ పంపుతానయ్యా!
రైతు అప్పు తీసుకుని వెళ్లిపోయాడు. అతడు అతని కూతురూ ఆకాశం వంక ఆశగా చూస్తూగడిపేవారు.
కానీ వానలూ లేవు. పంటలూలేవు. నేల బీటలు వారింది. పశువులు చనిపోసాగాయి.


ఒక రోజు రైతూ అతని కూతురూ విచారంగా కూర్చుని ఉన్నారు అమ్మాయి బొంతకుడుతుంది. అప్పుడు ఇంటికి షావుకారు వచ్చాడు.
ఏమయ్యా నా అప్పేది? త్వరగా తీర్చెయ్యి లేకపోతే జైలుకు పంపిస్తాను. మూడేళ్ల నుండీ అప్పు తీసుకోవడమేగానీ, తీర్చడమేం లేదా? అన్నీదొంగ వేషాలు!
రైతు భయపడుతూ లేచి నిలబడ్డాడు షావుకారు రైతును పొలంలో ఒక మారు మూలకు పిలుచుకెళ్లాడు.
చూడు. అప్పు తీర్చేందుకు ఒక సులభమైన ఉపాయం ఉంది. నీ కూతుర్ని నేను పెళ్లిచేసుకుంటాను ఇక నీకప్పుడు తబ్బే డబ్బు కాదన్నావంటే, నీ ఇంటిని నాశనం చేసేస్తాను.



రైతు అవాక్కయి పోయాడు. తన గుడిసెకేసి బయలుదేరాడు.
నాన్నగారూ, షావుకారేమని బెదిరించాడు?



నిన్ను పెళ్లి చేసుకుంటాడుట. ఈ షావుకారు మన దగ్గర్నుంచి జన్మ జన్మల అప్పూ లాగేట్టున్నాడు.
నాన్నగారూ, షావుకారు దగ్గరికెళ్లండి. అతనెంత పెద్ద వాడు నేనతనికి మనవరాలి వయసుదాన్ని నన్నుగనుక చూస్తే అతడు తన పట్టుదల వదిలేస్తాడు.


రైతూ, అతని కూతురూ షావుకారు వద్దకి వెళ్లారు. బైట గుమ్మం దగ్గరే ఉన్నాడు షావుకారు ఇద్దరు ముగ్గురు నౌకర్లు కూడా అక్కడే ఉన్నారు.


రైతు కూతురు చప్పున షావుకారు పాదాలపై బడి దణ్ణం పెట్టింది.
షావుకారుగారూ, మేము నిరుపేదలం బాబూ! మమ్మల్ని మీరు కనికరించాలి.


చూడు, ఎవరి నుదుటి రాతా మారదు ఎలా జరగాలో అలా జరుగుతుంది. నీ అదృష్టాన్ని పరీక్షిద్దాం. ఎటు వంటి ఫలితం వచ్చినా భరించాలి.
అదృష్టాన్ని ఎలా పరీక్షిస్తారు? బాబూగారూ!


ఇదిగో, ఈ తలుపు దగ్గిర నల్లవి, తెల్లవి రాళ్లు ఉన్నాయి. ఈ సంచిలో ఒక నల్లరాయిని, తెల్లరాయిని వేస్తాను. ఈ సంచిలో చెయ్యిపెట్టి నువ్వొక రాయి బైటికి తియ్యి నల్ల రాయి గనుక బైటికి తీస్తే, నన్ను పెళ్లాడాలి. ఒక వేళ తెల్లరాయి గనుక తీస్తే, మీ అప్పంతా రద్దు చేసేస్తాను. అపైన నువ్వు పెళ్లాడాలనే షరతు కూడా ఉండదు. సరేనా?
నాకీ పరీక్ష సమ్మతమే బాబూ.
ఒద్దమ్మా-ఒద్దు దీనికి ఒప్పుకోకు తల్లీ.
షావుకారు వంగి రెండు నల్ల రాళ్లు తీసి సంచిలో వేశాడు. అ అమ్మాయి విశితంగా గమనిస్తూనే ఉంది. షావుకారు చేసిన మోసాన్ని తెలుసుకొంది.
షావుకారు ఆమె ముందుకి సంచిని చాచాడు. ఆ అమ్మాయి సంచిలో చేయిపెట్టి ఒక రాయిని బైటకు తీసింది చెయ్యి బైటకు తీస్తూనే గబుక్కున రాతిని చెయిజార్చి కింద పడవేసింది.
క్షమించండి షావుకారుగారూ! నా చేతిలో నుంచి రాయి కింద పడిపోయింది. రెండోరాయి సంచీలోనే ఉందిగదా. చూడండి. అది తెల్లదో, నల్లదో?



Printed at Shivam Offset Press, A-12/1 Naraina Indl. Area, Phase-I, New Delhi-110 028